



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 4 సెప్టెంబర్ 2025 పేజీలు 12


### యువత ఆధునిక సాంకేతికతను

# సద్వినియోగం చేసుకోవాలి...

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- హాకింపేటలో అధునాతన సాంకేతిక కేంద్రానికి భూమి పూజ చేసిన మంత్రి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):** యువత ఆదునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం దుద్యాల మండలం హాకింపేట పరిసరాల్లో నూతనంగా నిర్మించే అధునాతన సాంకేతిక కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి తో కలిసి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4000 కోట్ల రూపాయలతో ఏటీసీ, ఐటిఐ లను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. 7 కోట్ల 20 లక్షల వ్యయంతో హాకింపేటలో చేపట్టే ఆధునాతన సాంకేతిక కేంద్రం ద్వారా యువత భవిష్యత్తును మార్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. భవన నిర్మాణమే కాకుండా అధునాతన యంత్రాల కొనుగోలు కోసం 36 కోట్ల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మిగతా 3లో

## కేబుల్ వైర్లతో నానా కష్టాలు...



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3): తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం పర్మిషన్ లేకుండా కరెంట్ స్థంబాలకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను కట్‌చేస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని మణికొండ క్వార్టర్స్ బస్టాప్‌లో కట్ చేసిన ఇంటర్‌నెట్ వైర్లను కుప్పలుగా అక్కడే వదిలే యడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మున్సిపల్ అధికారులు చోరవ తీసుకొని వాటిని తొలగించాలని స్థానికులు మోర పెట్టుకుంటున్నారు.

## కలలు కనండి.. ఉన్నత శిఖరాలు అందుకోండి : కలెక్టర్ మను చౌదరి ప్రేరణ

**విద్యార్థుల అవసరాలన్నీ తీరుస్తాం - ఆటవస్తువులు, పుస్తకాలు, క్రీడా సామగ్రి కల్పిస్తామని హామీ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3) : "మీకు కావలసిన ఆటవస్తువులు, పుస్తకాలు, మౌలిక వసతులు అన్నీ కల్పిస్తాం. మీరు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి" అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి విద్యార్థులను ప్రోత్సహించారు. బుధవారం కీసర మండల కేంద్రం కీసర గుట్టలో తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ (బాలుర)ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మిగతా 3లో

## టోకెన్ దొరికితేనే యూరియా..

- సహకార సొసైటీ ముందు బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే యూరియ కొరత!!...
- కేవీపీస్, వ్యవసాయ కార్మిక సంఘం
- ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే యూరియా కొరత



యాలాల మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 03) కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు యూరియా కొరత ఏర్పడిందని కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్క య్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప అన్నారు. మిగతా 3లో

## బాలాపూర్ వినాయకుడిని దర్శించుకున్న ఉన్నతాధికారులు

### నిమజ్జన మార్గం ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్లు, కలెక్టర్



బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 03):బాలాపూర్ గ్రామంలో కొలువై ఉన్న అతిపెద్ద బాలాపూర్ వినాయకుడిని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి తోపాటు కమిటీ నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించి, శాలువాలు కప్పి, స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. తరువాత అధికారులు బాలాపూర్ గణేష్ నిమజ్జనానికి ఉపయోగించే రోడ్డు మార్గాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, భద్రతా చర్యలు, రోడ్ల మరమ్మతులు, శానిటేషన్ తదితర ఏర్పాట్లను సమీక్షించారు. రాబోయే నిమజ్జన మహోత్సవం సందర్భంగా ఎటువంటి అంతరాయం లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సంబంధిత శాఖలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రేబిస్ వ్యాధి నుండి రాష్ట్రాన్ని రక్షించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

### మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 03 ) :రేబిస్ వ్యాధి నుండి రాష్ట్రాన్ని రక్షించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ, నీలం సంజీవ రెడ్డి నగర్ కాలనీలో గల చలసాని కళ్యాణ మండపంలో బ్లూ క్రాస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో "రేబిస్ ఫ్రీ తెలంగాణ"అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు.రేబిస్ వ్యాధి నుండి రాష్ట్రాన్ని పూర్తిగా రక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులో 320 పెంపుడు కుక్కలకు, 23 వీధి కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ వనిత, వెటర్నరీ డాక్టర్,బ్లూ క్రాస్ ఇంచార్జి కుమారి, మున్సిపల్ సిబ్బంది,బ్లూ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవే రిన ఇందిరమ్మ ఇళ్లు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:3): జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంతో సంతోషంగా నిర్మాణాలు చేపట్టారు అని స్థానిక ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ రోజు దాస్య నాయక్ తండాలో ఇళ్లు స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభ కార్యక్రమములో ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం మేస్త్రిలు స్లాబ్ పనులు ప్రారంభించారు అని ఆయన తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం అల్లుడు వస్తే ఎక్కడ పండుకోవాలి , చిన్న అగ్గిపెట్టె లాగ ఇళ్లు ఉండవద్దని మా ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం లు కట్టిస్తామని ఎన్నో ప్రగల్భాలు కొట్టారని మండల వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్ గుర్తు చేశారు. మా కాంగ్రెస్ పార్టీ తరపున మా పార్టీ అధికారంలో కి వస్తె మన రాష్ట్రంలోని నిరుపేద కుటుంబానికి ఒక్క ఇల్లు మంజూరీ చేస్తామని ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది అని ఆయన అన్నారు. అలాగే సి ఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మన ఎమ్మెల్యే శంకరన్న హహర్నిషలు కష్టపడుతున్నారు అని ఆయన తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ హన్మంతు రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ దేవ్ నాయక్, గాలి గూడ పంచాయతీ కార్యదర్శి పాండు రంగ గౌడ్, ధర్మా తండా పంచాయతీ కార్యదర్శి యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందునాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమార్, యూత్ వైస్ ప్రెసిడెంట్ సురేందర్, మాజీ యూత్ అధ్యక్షుడు వేణు, గ్రామ అధ్యక్షుడు పాండు, మంగ్యా నాయక్, వెంకటేశ్, హలి, కదిర్, యాదగిరి, యుసుబ్, ప్రేమ్ కుమార్, ఆయా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి : టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 03) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని జనచైతన్య కాలనీ అయ్యప్ప ఆలయంలో నెలకొల్పిన గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు కొనసాగుతున్నాయి.బుధవారం టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అయ్యప్ప ఆలయంలోని గణనాథుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం బీజేపీ సీనియర్ నాయకుడు పలుస శ్రవణ్ కుమార్ గౌడ్ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్తయ్య, శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బచ్చిగళ్ల రమేష్, తూళ్ల నర్సింహగౌడ్, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, జగదీశ్ యాదవ్, దేశగోని సురేందర్, గౌని వినోద్ గౌడ్ పాల్గొన్నారు.

# యూరియా కోసం హరిగోస పడుతున్న రైతన్నలు

**- పడిగాపులతో పాటు పోలీసుల జులూం భరిస్తున్న రైతులు - రైతుల నోటా కేసీఆర్ మాట వినిపిస్తుందని టిఆర్ఎస్ నాయకులు వెల్లడి**



యాచారం,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3): బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే రైతన్నలు చీకు చింతా లేకుండా తమ పని తాము చేసుకుంటూ రాజు లాగా బ్రతికారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నేడు పడరాని పాట్లు పడుతూ యూరియా సంచుల కోసం పడిగాపులు కాస్తున్నారని యాచారం మండల టిఆర్ఎస్ నాయకులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోజు యాచారం ప్రాథమిక వ్యవసాయ సహకార (పిఎసిఎస్) సంఘం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఇప్పటికే ఆలస్యమైన యూరియా వల్ల పంటలు చెడిపోతుంటే ప్రభుత్వం యూరియా సంచులు అందిచడం లేదని, పంచడానికి వచ్చిన యూరియాకు రైతులు పడిగాపులు కాస్తున్నారని, పోలీస్ పహారాలో, వారి జులూం మధ్య రైతులకు యూరియా సంచులు పంపిణీ చేస్తున్నారని ఆగ్రహించారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా బస్తాలు అందేవని, రైతులను రాజులుగా చేసిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని, తొందరపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించామని పడికాపులు కాస్తున్న రైతులు తమతో ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్తామని టిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

### కుటుంబ సభ్యులతో కలిసి బాలాపూర్ బడా గణేష్‌ను దర్శించుకున్న...అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 03):మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ గ్రామంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుని గురువారం నాడు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు కుటుంబ సభ్యులతంగా కలిసి దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులందరితో కలిసి వారిని శాలువతో ఘనంగా సత్కరించి మహాప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు బడంగ్ పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి సభ్యులు మాజీ కార్పొరేటర్లు సంగ్ పరివార్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## గణనాథుడి సేవలో మాజీ కౌన్సిలర్ కె .ఉషారాణి



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03)నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని బసవన్న దేవాలయంలో గొంగళ్ళ మంజుల సంతోష్ కుమార్ నిర్వహించిన గణనాథుని పూజా కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కే ఉషారాణి పాల్గొన్నారు. అనంతరం దేవాలయం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు నీరడి స్వామికి అభినందనలు వెల్లువ



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03)నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నీరడి స్వామిని మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, వేణుగోపాల స్వామి దేవాలయం వైస్ చైర్మన్ జీడి క్రాంతి, సతీష్ లు శాల్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## వినాయక మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టిన చిన్నారులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03)గణపతి నవరాత్రుల సందర్భంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ వినాయక మండపంలో సంస్కృతి కార్యక్రమాలు చేపట్టిన చిన్నారులకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి.

# యువత ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి...



మొదటిపేజీ తరువాయి... ముఖ్యంగా గ్రామీణ యువతకు అందుబాటులో ఉండే విధంగా ఏటీసీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.
యువత సాంకేతిక రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ఉపాధి పొందాలని మంత్రి పిలుపునిచ్చారు.యువత సాంఘిక రంగాన్ని మంది పుచ్చుకున్నట్లయితే ఉద్యోగాలు పొందడం చాలా సులభం అని మంత్రి అన్నారు.
అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యువతను ప్రోత్సహిస్తూ ఏటిసిల్లో చేరే విధంగా చూడాలని మంత్రి సూచించారు.
గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంచి తెలిపారు.ఈ



కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జోనల్ మేనేజర్ కవిత, ఏటిసి ప్రిన్సిపల్ కన్వీనర్ నరేంద్రబాబు, ఏటీసీ ప్రిన్సిపల్ శ్యాంసుందర్ , తహసిల్దార్ కిషన్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టోకెన్ దొరికితేనే యూరియా...



ఆందోళన చేస్తున్న కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మొదటిపేజీ తరువాయి...
మండల కేంద్రంలో బుధవారం అన్నదాతలు ఆందోళనకు దిగారు. యూరియా బస్తాల కోసం సహకార సొసైటీ దగ్గర రైతులు బైఠాయించి ధర్నా నిర్వహించారు,రైతులకు మద్దతుగా కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ధర్నాకు మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు యూరియా లారీ ముందు కూర్చొని అడ్డుకోవడం జరిగింది.రైతులకు, అధికారులకు మధ్యగొడవ తలెత్తడంతో యాలాల ఎస్ఐ విఠల్,పోలీసులు అక్కడికి చేరుకొని గొడవను సద్దుమానింగిచారు, వెంటనే యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు.రైతులు తమ యొక్క పనులు వదిలి పెట్టుకొని రోజుల తరబడి యూరియా కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు.ఇప్పటికే వరి పంటకు వేయవలసిన యూరియా వేయకపోవడం వల్ల వరి పొలాలకు భారీగా నష్టం వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు.

కేంద్రం నిర్వాహకులు తమను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఒకరిపై ఒకరు నెపం పెడుతూ తమకు యూరియాను ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులు రైతులకు నచ్చజెప్పడంతో పాటు యూరియా బస్తాలు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.రైతులకు మద్దతుగా ప్రజా సంఘాల నేతలు మద్దతుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో రైతులు కర్రే ఆశప్ప,అశోక్, నారాయణ నాయక్, నర్సయ్య,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కలలు కనండి.. ఉన్నత శిఖరాలు అందుకోండి



మొదటిపేజీ తరువాయి... తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడుతూ, వారికి అవసరమయ్యే అంశాలను అడిగారు. విద్యార్థులు తాగునీరు, లైబ్రరీ పుస్తకాలు, క్రీడా సామగ్రి, బిట్స్ కావాలని కోరగా, కలెక్టర్ వెంటనే స్పందించి అన్ని అవసరాలు తీర్చుతామని హామీ ఇచ్చారు.

తదుపరి పాత భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి, వర్షపు నీరు కారడం, గోడలు బలహీనంగా ఉండడాన్ని గమనించారు. అదనపు గదుల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. కిచెన్‌లో కోతుల బెడద ఎక్కువగా ఉందని, గ్రిల్ డోర్లు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ నరసింహులు తెలపగా, వాటిని తక్షణమే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

రైఫిల్ షూటింగ్ రూమ్, కిచెన్ స్టోర్ సహా అన్ని గదులను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అని అడిగి తెలుసుకున్నారు. సిద్ధంగా ఉన్న వంటకాలను స్వయంగా రుచి చూశారు.

ఈ కార్యక్రమంలో డీఈవో ఐ. విజయకుమారి, కీసర తహశీల్దార్ అశోక్, ప్రిన్సిపల్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ అడ్జస్ట్మెంట్ కేవలం ఎస్జీటీలకేనా...

### పిఎస్ హెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు తుప్పలు ఆనంద్ కుమార్



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):**
వర్క్ అడ్జస్ట్మెంట్ అనేది కేవలం ప్రాథమిక పాఠశాలలపై జరుగుతున్న కుట్రగా ఉందని పిఎస్ హెచ్ఎంఏ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తుప్పలు ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ...ఉన్నత పాఠశాలలో లేని రూల్స్ ఎస్జీటీలకే ప్రతి సంవత్సరం డిప్యూటేషన్ విషయంలో టెన్షన్ పడవలసి వస్తుందన్నారు. ఉన్నత పాఠశాలలో 20 మంది విద్యార్థులు ఉన్నచోట కూడా పదిమంది ఉపాధ్యాయులు ఉన్నప్పుడు ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులు ఉన్నచోట ఒక హెడ్మాస్టర్ నలుగురు ఉపాధ్యాయులు ఉండకూడదా అని అన్నారు. విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తితో సంబంధం లేకుండా హైస్కూల్లో మాదిరిగా హెచ్ఎం నాలుగు సబ్జెక్టులకు నలుగురు టీచర్స్ స్థిరంగా ఉండేటట్లు చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## సెలవుపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...

- 15 రోజులు లీవ్ పెట్టిన కలెక్టర్
- 15 రోజులు ఇంచార్జ్ కలెక్టర్‌గా రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డికి పూర్తిస్థాయి బాధ్యతలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ 15 రోజుల పాటు సెలవుపై వెళ్లారు. 15 రోజుల పాటు వికారాబాద్ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్‌గా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు.



ఇంచార్జీ కలెక్టర్ నారాయణ రెడ్డి

## గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి



**శామీర్ పేట,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 03):**
గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అలియాబాద్ మున్సిపాలిటీ హనుమాన్ టెంపుల్ వద్ద సాయిరాం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని దర్శించి, విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మృతుడి అంత్యక్రియలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం...



**మర్పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):** మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో గొల్ల సిద్దయ్య అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. అట్టి విషయం తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి సిద్దయ్య అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు పంపించారు.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మనీలా సురేశ్ కుమార్ యాదవ్ గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన రూ. 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, ఆంజనేయులు యాదవ్, రమేష్, శేఖర్, జనార్ధన్ సుభాష్, అనంతి, శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన భోజిరెడ్డి, నర్సింగ్ రావు ముదిరాజ్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 03):** చౌదరిగూడలో బుధవారం స్థానిక మాజీ వార్డు సభ్యులు రడమల్ల భోజిరెడ్డి, పసులాది నర్సింగ్ రావు ముదిరాజ్, మంచాల సుధాకర్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని సూచిస్తూ, అర్హులందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు అవుతాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు.

# ఇంటింటికి ఎల్ఐసీ పాలసీతో రక్షణ కల్పించండి

▶▶ ఎల్ఐసీ ఎక్స్‌కూటివ్ డైరెక్టర్(క్లియా) పి.సి పాయిక్ రే ▶▶ కేశంపేట మండలంలోని ప్రతి గ్రామాన్ని భీమా గ్రామం చేయండి

▶▶ తెలుగు రాష్ట్రాల్లో కేశంపేట పైలట్ మండలంగా ఎంపిక చేసిన ఎల్ఐసీ







కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): కేశంపేట మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి ఎల్ఐసీ పాలసీని చేయించి మనుషులతో పాటు వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని ఎల్ఐసీ ఎక్స్‌కూటివ్ డైరెక్టర్(క్లియా) పి.సి పాయిక్ రే అన్నారు. జడ్చర్ల బ్రాంచి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఏజెంట్ల ప్రత్యేక సమావేశంలో ఆయన జోనల్, డివిజన్, బ్రాంచి స్థాయి అధికారులు కలిసి పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కేశంపేట మండలాన్ని ఎల్ఐసీ పైలట్ మండలంగా ఎంపిక చేసుకుంది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఏజెంట్లు అన్నివర్గాల ప్రజలతో ఎల్ఐసీ పాలసీలను చేయించి వారి భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని సూచించారు. ఏజెంట్లు తాము ఎంచుకున్న గ్రామంలో ఆర్థిక సంవత్సరంలో 100 పాలసీలతో పాటు 5 లక్షల రూపాయల ప్రీమియంను సాధిస్తే ఆ గ్రామానికి ఎల్ఐసీ 1 లక్ష రూపాయలకు పైగా బహుమతిగా అందజేస్తుందని తెలిపారు. ఏజెంట్లు ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎల్ఐసీ పాలసీ వల్ల కలిగే ఉపయోగాలను వివరించి వారి కుటుంబానికి, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే విధంగా పాలసీలను చేయించాలని సూచించారు. జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్, సీనియర్ డివిజినల్ మేనేజర్ సంధ్యారాణిలు మాట్లాడుతూ ఎల్ఐసీ చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఆయా గ్రామాల్లోని ప్రజలకు భీమా రక్షణ లభిస్తుందని, ఎల్ఐసీ ఆర్థికంగా అందజేసే నగదుతో అభివృద్ధి పనులకు ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎల్ఐసీ అధికారులు ఏజెంట్లకు అన్ని విధాలుగా సహాకరిస్తారని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఇంచార్జ్ ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థ కేశంపేట మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఏజెంట్ల ద్వారా గ్రామాల్లో ప్రజలతో పాలసీలను చేయించడానికి ప్రభుత్వశాఖల అధికారులందరము పూర్తి సహాయ, సహాకారాలు అందజేస్తామని తెలిపారు. భీమా గ్రామంగా ఎంపికైన ప్రతి గ్రామానికి ఎల్ఐసీ అందజేసే నగదు ప్రోత్సాహంతో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ మార్కెటింగ్ మేనేజర్ సి.రాజ్‌కుమార్, డివిజినల్ మేనేజర్ సీఎల్ఐఏ రవిశంకర్, బ్రాంచ్ సీనియర్ మేనేజర్ శంకర్, షాద్‌నగర్ ఎస్ఓ మేనేజర్ ఫణిభూషణ్, ఏబీఎం రవీందర్‌నాయక్‌లతో పాటు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుంది

▶▶ జిల్లా సీఐటీయు ప్రధానకార్యదర్శి ఎం చంద్రమోహన్ ▶▶ సీఐటీయు మండల అధ్యక్షులుగా బుడ్డీరపు శ్రీనివాస్





కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): కేంద్రంలో మోడి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా వారి హక్కుల కాలరాసారని జిల్లా సీఐటీయు ప్రధానకార్యదర్శి ఎం.చంద్రమోహన్,శ్రామిక జిల్లా మహిళ కన్వీనర్ జి.కవిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీతారామశాస్త్రీ పంక్షన్ హాల్లో సీఐటీయు మండల అధ్యక్షుడు బాల్‌రాజ్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ... నరేంద్రమోడి ప్రభుత్వం కార్మిక చట్టాలని నాలుగు లేబర్ కోడ్‌లు పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని పేర్కొన్నారు.కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా సమ్మె చేయడం, ధర్నాలు,బంధులు చేయడం కానీ చేయకూడదనే సాకుతో కార్పోరేట్లకు కొమ్ముగాసేటటువంటి ప్రయత్నం చేస్తూ కార్మికులనకు కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక వ్యతిరేక విదానాన్ని అమలు చేయడం మోడి ప్రభుత్వానికి పరపాటిగా మారిందని అన్నారు.

పెరుగుతున్న ధరలకు అపేగేంగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగి చేసినకష్టంతో కుటుంబాలు గడవక అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భంలో సుప్రింకోర్టు మందలించి 18 వేల వేతనం ఇవ్వాలని చెప్పిన స్పందన లేదని విమర్శించారు. మాటలు తప్ప చేతలు లేవని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మిక చట్టాలు ఎక్కడ అమలు కాక వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న తీరుతెన్నులు చూస్తుంటే ఈ పాలక వర్గానికి కార్మికులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు.కార్మికుల హక్కుల కాలరాసే ప్రభుత్వాలపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

★సీఐటీయు మండల నూతన కమిటీని 15 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. సీఐటీయు మండల కన్వీనర్‌గా బుడ్డీరపు శ్రీనివాస్‌ను ప్రకటించారు.కార్యక్రమంలో రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్,వ్య.కా.స రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్, ఆశాల సంఘం నాయకురాలు సరస్వతీ, ఆశల సంఘం శ్రీలత, బీసీడబ్ల్యు సంఘం బండి సత్తయ్య, కార్యదర్శి పొల్కం శ్రీరాములు, మధ్యాహ్న భోసం సంఘం కార్యదర్శి కె.శ్రీనివాస్, పీల్డ్ అసిస్టెంట్ సంఘం నాయకుడు నర్సింహ, మిషన్ భగీరథ నాయకులు లక్ష్మణ్,ఆర్టీసీ కార్మికులు సాయిలు, భవననిర్మాణ సంఘం,మధాహ్న భోజన సంఘం వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తనయుడు ప్రమాదంలో దుర్మరణం, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చిన ఎమ్మెల్యే

★లండన్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన తర్రే చైతన్యకుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 03): కష్ట సమయంలో వారికి ధైర్యం చెప్పి ఓదార్చిన స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.ఇటీవల లండన్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం ఘటన చోటు చేసుకుంది, మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామానికి చెందిన తర్రే ఐలయ్య యాదవ్, మంగమ్మల చిన్న కుమారుడు తర్రే చైతన్య యాదవ్ లండన్ లో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారని తెలిసి వారి ఇంటికి వెళ్లి మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భౌతిక కాయం త్వరితగతీన స్వగ్రామం నాదర్గుల్ చేరేలా ఎంబసీ అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. తర్రే కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి కష్ట సమయంలో వారికి ధైర్యం చెప్పి, ఓదార్చారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుస్తాం

–మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక స్థానాలు గెలవడం ఖాయమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ముడిమ్యాల మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలతదర్శన్, పలువురు మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు గోనె కరుణాకర్‌రెడ్డి, శ్రీశైలం, మాధవ్‌రెడ్డి, శ్రీనివాస్, శేరి రాజు, ఆరిఫ్, రాంప్రసాద్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## గంగారంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు3): మండలంలోని గంగారం గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8 తేదీ కందుకూరు మండలానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రానున్నరని తెలిపారు. వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచాలని డిమాండ్ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల. గీత కార్మికులు .బీడీ కార్మికులు. చేనేత పెన్షన్లన్నీ 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ మహేశ్వర నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాయికుంట గణేష్ మాదిగ ఉపాధ్యక్షులు ఆదిరాల భారత్ మాదిగ యాదమ్మ, వెంకటమ్మ, నరసమ్మ, సుశీల, పద్మ, పాల్గొన్నారు.

## బాలాపూర్ గణేష్ నిమజ్జనానికి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

బాలాపూర్ గణనాథున్ని దర్శించుకొని,నిమజ్జన మార్గాన్ని పరిశీలించిన విద్యుత్ అధికారులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):బాలాపూర్ గణేష్ నిమజ్జన సందర్భంగావిద్యుత్ సమస్యలు కలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని డైరెక్టర్ ఆపరేషన్ నరసింహులు అన్నారు. ఈ మేరకు బుధవారం బాలాపూర్ బడా గణేశున్ని విద్యుత్ అధికారులతో కలిసి ఆయన దర్శించుకున్నారు. అనంతరం బాలాపూర్ గణేష్ నిమజ్జన మార్గాన్ని రంగారెడ్డి జోన్ సీఈ పాండ్యా నాయక్, రాజేంద్రనగర్ విద్యుత్ ఎస్ఈ శ్రీరామ్ మోహన్, కందుకూరు డిఇ గోపాల కృష్ణ, మామిడిపల్లి ఏడిఈ శంకర్, పహాడిషరీఫ్ ఏఈ సత్యనారాయణ, బాలాపూర్ ఏఈ రాజు, విద్యుత్ సిబందితో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.బాలాపూర్ గణేష్ నిమజ్జనం సందర్భంగా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విద్యుత్ వినియోగానికి సంబంధించి ట్రాన్స్ఫార్మర్ల దగ్గర సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు తెలిపారు. వేలాడే కేబుల్ తీగలను తొలగించి, ఎక్కడైనా పాడైన స్తంభాలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. గణేష్ నిమజ్జనంలో ప్రజలకు, నిమజ్జనానికి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బాలాపూర్ గణపతి మండపాల దగ్గర, నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్ సరఫరా తీరును పరిశీలించారు.విద్యుత్ సరఫరాలో నిర్లక్షంగా ఉండకూడదని సిబ్బందికి సూచించారు.నిమజ్జనం రోజు విద్యుత్ సరఫరాలో అంతరాయము లేకుండ చూస్తామని తెలిపారు.

# ప్రజలు ఓడించిన తీరుమారని బీఆర్ఎస్



- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తున్నాం
- త్వరలో వచ్చే ఎన్నికల్లో విజయం మాదే
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్

**కోటపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3):** గత పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని, అందుకే ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పిన తీరు మారలేదని కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ నర్సింగ్ నాయక్ మండి పడ్డారు. మంగళవారం కోటిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని విమర్శిస్తూ చేసిన ర్యాలీని ఉద్దేశించి ఆయన బుధవారం కోట పల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.... ప్రజల వెన్నంటే ఉండి ప్రజాభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. గత పది సంవత్సరాల పాటు ప్రజలకు చేసింది ఏమి లేకనే ఓటుతో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పారని అన్నారు. ప్రజాభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారిగా అమలుపరుస్తుందని, దాంట్లో భాగంగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, రేషన్ కార్డులను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరుస్తుంటే అది చూసి ఓర్వలేకే ఏవేవో మాట్లాడుతున్నారు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు సర్పంచ్ స్థానాలను కూడా గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మత్స్య శాఖ మాజీ అధ్యక్షులు బందె య్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం,, నాయకులు శ్రీశైలం, సత్తార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలి

## ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ రాజేష్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 03):** ప్రజలు స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ పి. రాజేష్ అన్నారు. ఘట్ కేసర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ ఆలోచనతో సామాజిక, మార్పు కోసం మనం కార్యక్రమంలో భాగంగా బుధవారం పర్యావరణాన్ని పదిలపరుద్దాం. భవిష్యత్తుకు భరోసా నిద్దాం పోస్టర్ ఆవిష్కరణలో కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన ఎన్నో అనార్ధాలు ఏర్పడుతున్నాయని, నేడు పర్యావరణంలో సమతుల్యలత లోపించిందని తెలిపారు. స్ఫూర్తి ఆర్గనైజేషన్ వర్యావరణ పరిరక్షణకు తీసుకుంటు కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. సమిష్టిగా ప్లాస్టిక్ నివారణతో పాటు మొక్కలు నాటాలని సూచించారు. బహిరంగంగా చెత్తను, ఇతర వ్యర్థాల ను కాల్చడం వలన విషవాయువులు వెలువడే అవకావాలు ఉంటాయని, దాని ద్వారా అనారోగ్యాల భారిన పడాల్సిన పరిస్థితులు ఉంటాయని తెలిపారు. అంతకు ముందు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య మాట్లాడుతూ స్పూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న మార్పు కోసం మనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సామాజిక మార్పుకోసం కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు తమ ఇంటితో పాటు పరిసర ప్రాంతంలో ప్లాస్టిక్ నివారణపై అవగాహణ కల్పించాలని సూచించారు.

అనంతరం విద్యార్థులతో ఓవన్ బర్నింగ్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ సతీష్, శానిటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మీ, ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, సభ్యులు వరికుప్పల లింగస్వామి, పరుశురాం లంబ రాజు యాదవ్, విద్యార్థులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బషీర్‌బాయ్ కుంట కట్టకు పడిన గండిని
# 24 గంటల్లో మూసివేసిన ఇరిగేషన్ అధికారులు

## - ఆనందంతో రైతన్నలు



పెద్దేముల్ మండల మారేపల్లితండా బషీర్‌బాయ్ కుంటకు పడిన గండిని జేసీబీలతో బాగుచేయించిన దృశ్యం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03)**: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల మారేపల్లితండా బషీర్‌బాయి కుంట కట్టకు పడిన గండిని ఇరిగేషన్ అధికారులు 24 గంటల్లో పూర్చి వేశారు. డీఈ శీరీష, ఏఈ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు పెద్దేముల్ మండల ఇరిగేషన్ వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రవీన్ పనుల వద్ద ఉండి కట్టకు పడిన గండి వద్ద ఇసుక సంచులతో పాటు రైతులు, జేసీబీల సహకారంతో గండిని మూసి వేయించారు..బుదవారం కోటపల్లి ప్రాజెక్టు ఏఈ శ్యాంప్రసాద్ వచ్చి పనులను పరిశీలించారు. పెద్దేముల్ మండల మారేపల్లితండా బషీర్‌బాయి కుంట ఆయకుట్టు రైతులు కుంటకు పడిన గండిని గమనించి సమయానికి ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సమయానికి గండి



పూడ్చి వేయడం జరిగిందని, ఆలస్యం అయితే మూడు నాలుగు రోజులల్లో బషీర్‌బాయి కుంటలో ఉన్న సాగు నీరు వృధా పోతుందని ఏఈ శ్యాంప్రసాద్‌తో పాటు వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రవీన్ అన్నారు. రైతులు సరైన సమయానికి సమాచారం ఇచ్చిన వెంటనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 24 గంటల్లో గండికి పూడ్చి వేయడంతో రైతులు ఇరిగేషన్ అధికారులకు కృతజ్ఞతలు తెలియచేశారు. మారేపల్లితండా బషీర్‌బాయ్ కుంట సుమారు 12 ఎరకాల విస్తీర్ణం, సుమారు 42 ఎకరాల పంటకు సాగు నీరు అందిస్తుందని ఇరిగేషన్ అధికారుల ద్వార తెలసింది. గతంలో ఎన్నడు బషీర్‌బాయి కుంటకు ఏలాంటి గండి పడలేదని, ఇది పడటం మొదటి సారని ఆయకట్టు రైతులు అంటున్నారు. అదేవిదంగా కాలువ తీతల్లో కోతకు గురవుతున్న కట్టను కూడ బాగుచేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు.కట్టకు ఆనుకోని తవ్విన గంత వల్ల కట్టకు ప్రమాదం ఉందని, దానిని కూడ వెంటనే బాగు చేయాలని రైతులు కోరగా ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియచేసి బాగుచేయిస్తామన్నారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్ధులు చదువు విషయంలో పోటీతత్వం కల్పించేందుకు ఛాలెంజ్ ట్రోఫీని తీసుకురావడం జరిగిందని ప్రముఖ న్యాయవాది బోడ శ్రీనివాస్ రావు, సీనియర్ జర్నలిస్ట్ కర్రె గణేష్ లు తెలియజేశారు. గతేడాది 2023-24వ విద్య సంవత్సరంలో కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్ధులు మేడ్చల్ జిల్లాలో ప్రధమ స్థానంలో నిలువుగా వారికి ఛాలెంజ్ నిర్వాహకులు కీసర పాఠశాలకు ఛాలెంజ్ ట్రోఫీని అందించారు. కాగా ఈ యేడు 2024-25వ వార్షికంలో కీసర మండలంలో మొదటి స్థానం నాగారం ప్రభుత్వ పాఠశాల దక్కించు కుంది. ఆ ట్రోఫిని బుధవారం వారు తిరిగి తీసుకుంటూ కీసర పాఠశాలకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. తిరిగి ట్రోఫి ఈ యేడు దక్కించుకునేందుకు విద్యార్థులు పట్టుదలతో చదవాలని ఆకాంక్షించారు. పది ఫలితాల్లో 100శాతం గ్రేడ్ శాతం దక్కించుకున్న ప్రభుత్వ పాఠశాలకు తాము పాఠశా లకు ఛాలెంజ్ ట్రోఫీని ఇవ్వడంతో పాటు పాఠశాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంకై పే బ్యాక్ టు స్కూల్ కింద 10వేల నగదు సైతం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాంరెడ్డి, ఉపాద్యాయుల బృందం పాల్గొన్నారు. **కీసర, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 3):**

# పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి
## డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):** పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని 13వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా చాకలి లావణ్య మహిపాల్ దంపతుల గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరు పేదలకు సొంత స్థలం ఉంటే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యుడు మోత్కూరు వెంకటేష్, పిఎసిఎస్ డైరెక్టర్లు నాగని ఎల్లయ్య,భరత్ కుమార్ రెడ్డి,రాములు, ఐలగారి కృష్ణయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హనుమాన్ మందిరంలో అన్నదానం...

- స్థానిక యువకులతో కలిసి అన్నదానంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్03):** బషీరాబాద్ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ హనుమాన్ మందిరంలోని వినాయక మండపంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా భక్తులకు ఎలాంటి ఆటంకం ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ప్రజలకు కావాల్సిన వసతులు కల్పించాల్సిన బాధ్యత తమకున్నదని ఆమె అన్నారు. ఆ విగ్నేశ్వరు డి కృపతో మండల ప్రజలందరూ కూడా అష్ట ఐశ్వర్యాలతో పిల్లపాపలతో పచ్చని పంటలతో అన్ని కుటుంబాలు ప్రజలు సంతోషంగా జీవించాలని ఆమె కోరారు.



# కస్నా నాయక్‌కి డాక్టరేట్ ప్రదానం

## తాండాలకు స్ఫూర్తి నిచ్చే విద్యావేత్త





మహేశ్వరం,మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 3): మహేశ్వరం ఎంఈవో కస్నా నాయక్‌కు ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం వెంకటాపూర్ తండాకు చెందిన వ్యవసాయ కూలీ పనులు చేసుకునే మంగమ్మ, గోవింద్ దంపతుల కొడుకు విస్లావత్ కస్నా నాయక్, ఎం.ఏ ఎం.ఈడి చేసి విద్యారంగంలో విశేష కృషి చేసి, స్కూల్ అసిస్టెంట్ నుండి జిహెచ్‌ఎం, ఎంఈఓ వరకు అనేక ఉన్నత స్థానాలను అధిరోహించారు. ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి, తన జీవితాన్ని విద్యా సేవకు అంకితం చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమం, సకలజనుల సమ్మెల్లో తనదైన ముద్ర వేసుకున్న ఆయన, చదువుకుంటేనే ప్రశ్నించగలం అభివృద్ధి చెందగలం అనే నినాదంతో వందలాది తాండాల ప్రజలకు విద్యాస్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకు దూరమైన అనేకమంది యువతను ఉన్నత విద్యాభ్యాసం వైపు దారి చూపి, ఉద్యోగాలు సంపాదించి, సమాజంలో స్థిరపడేలా చేయడంలో ఆయన పాత్ర అపూర్వం. వివాహం తర్వాత తన సతీమణి చదువుకు దూరం కాకుండా, చదువు ప్రాముఖ్యతను తెలియజేసి, ఆమెను ఉన్నత విద్యాభ్యాసం చేసే విధంగా ప్రోత్సహించారు. ఫలితంగా, ఆమె ప్రస్తుతం న్యాయస్థానంలో ఉద్యోగం సంపాదించి, కుటుంబానికి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. అటు సినీ రంగంపై ఉన్న అభిరుచితో పలు చిత్రాలలో నటించి తన బహుముఖ ప్రజ్ఞను నిరూపించుకున్నారు. సమాజ సేవ పట్ల గాఢమైన నిబద్ధతతో విద్యా విస్తరణలో తనదైన శైలి చూపుతూ, నిజమైన విద్యావేత్త ప్రజావేత్తగా గుర్తింపు పొందారు. ఈ విశిష్టమైన సేవలను గుర్తించి ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ తరపున, లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా డాక్టరేట్ను ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం ప్రొఫెసర్ డాక్టర్ ఫిరోజ్ థామస్, సినీ నటుడు డాక్టర్ ఘర్షణ శ్రీనివాస్, నిర్మాత నటుడు డాక్టర్ మల్లం రమేష్, గూడూరి చెన్నారెడ్డి, డాక్టర్ ఆకుల మంజుల తదితర పాల్గొన్నారు. ఈ అవార్డు తనకు లభించడం గర్వకారణమని, అది మరింత బాధ్యతను పెంచుతుందని విస్లావత్ కస్నా నాయక్ పేర్కొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలి

**★ సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03) : రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేసి పంటలను రక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి విడనాడాలన్నారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. యూరియా దొరక రైతులు సహకార సంఘాల వద్ద రాత్రి సమయంలో క్యూ లైన్‌లో నిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే సమస్యను వెలుగులోకి తెచ్చిన రైతులను పోలీసులు ద్వారా యూరియా సరఫరా చేయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం మండల అద్యక్షుడు లట్టుపల్లి శేఖర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, ఆవుల యాదయ్య, కాళ్ల జంగయ్య, లెనిన్, సుధాకర్, శేఖర్ రెడ్డి, నాయకులు రాయికంటి జంగయ్య, బాల్‌రాజ్, కుకుడాల మాదవ్ రెడ్డి, బక్కతట్ల ఐలయ్య, మంథని రవిరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటుఆయిల్ పామ్ పంట సాగుకు ప్రభుత్వం

## రైతులకు రాయితీలు అందజేత జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్0 3) : ఆయిల్ పామ్ పంట సాగు రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్ పేర్కొన్నారు. సన్న చిన్నకారు రైతులు ఆయిల్ పామ్ పంటలను సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు.బుధవారం మండల పరిధిలోని ఆకుతోటపల్లి రైతువేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహనా, మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి సురేష్ హాజరై మాట్లాడుతూ. రైతులు ఆయిల్ పామ్ పంట సాగు తో అధిక లాభాలు పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పంటకి కోతుల బెడదా గాని , కూలీల అవసరం లేదని తక్కువ పెట్టుబడి ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించేందుకు రైతులకు భారీగా రాయితీలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. మొక్కలకు 90% రాయితీ, డ్రిపుకు 80% నుండి 100% రాయితీ ,మొక్కలు నాటిన 4 సంవత్సరాల వరకు ఎకరానికి రూ, 4200/- మెయింటనెన్స్ కింద రైతులకు అందజేస్తుందని తెలిపారు.ఈ పంటకి దళారీ వ్యవస్థ లేదని 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం రైతులు పంట అమ్ముకోవడంలో రక్షణ కల్పిస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా ను ప్రభుత్వం వాల్యూ ఆయిల్ అనే కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుందని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కంపెని రైతులనుండి పంట కొనుగోలు చేస్తుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి ఆయిల్ పామ్ పంట సాగు చేసిన రైతులకు, వాల్యూ ఆయిల్ కంపెని కొనుగోలు ఒప్పంద పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, డివిజన్ ఉద్యాన అధికారి సౌమ్య, ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ ప్రమోద్, హెచ్.ఇ.ఓ శ్రవణ్ కుమార్, ఏ.ఇ. ఓ భూదేవి, పంచాయతీ కార్యదర్శి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వాడవాడలా గణపయ్యకు పూజలు

**–సద్గురు భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03)ః గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బొజ్జ గణపయ్య వాడవాడలా భక్తులచే పూజలందుకుంటున్నారు. మంగళ వారం రాత్రి చేవెళ్ల అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని మండపం వద్ద సద్గురు భజన మండలి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా భజన కార్యక్రమాలు నిర్వహించారు. రజకనగర్, అంబేద్కర్ కాలనీ(పోచమ్మ గుడి), హౌసింగ్‌బోర్డు కాలనీలోని గణేష్ మండపాల వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు శిరీష, తేజశ్రీ, చేవెళ్ల సొసైటీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, యూత్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ తదితరులు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, సభ్యులు తలారి శివకుమార్, బద్రి, కుర్మప్రసాద్, సద్గుర్ భజన మండలి అధ్యక్షులు కాసుల విరేష్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

# జి డి సి బడంగ్‌పేట్లో క్రీడా కార్యక్రమాలు విజయవంతం



బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 03):రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (జిడిసి)లో శారీరక విద్యా విభాగం ఎన్ ఎస్సెస్ యూనిట్ , ఎ, ఎఎ ఆధ్వర్యంలో క్రీడా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శారీరక విద్యా విభాగం సమన్వయకర్త శ్రీ నర్సింహ రాజు మార్గదర్శకత్వంలో జరిగిన ఈ పోటీల్లో వివిధ కోర్సులకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను, బృందస్ఫూర్తిని, క్రమశిక్షణను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. ప్రసాద్ మాట్లాడుతూ... "క్రీడలు విద్యార్థులలో శారీరక దారుఢ్యాన్ని మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయనీ అన్నారు. శారీరక విద్యా విభాగం ఈ దిశగా చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చివరగా విజేతలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది.అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం అందరికీ చిరస్మరణీయంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచింది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమార్, ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ లు డాక్టర్ సిహెచ్ వెంకటరెడ్డి, డాక్టర్ ఎన్. జ్యోతి, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రేవతి, బోటని డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ రాజ్, నరసింహ, డాక్టర్ కిరణ్ మై విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలపై అధికారుల పర్యవేక్షణ

**★బాలాపూర్ గణేష్ నిమజ్జన మార్గాన్ని పరిశీలించిన విద్యుత్ అధికారులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):బాలాపూర్ గణేష్ నిమజ్జన సందర్భంగావిద్యుత్ వినియోగదారులకు అంతరాయము లేకుండ విద్యుత్ సరఫరా అందిస్తామని రాజేంద్రనగర్ విద్యుత్ ఎస్ఇ శ్రీరాం మోహన్ అన్నారు.బస్తీ బాటలో భాగంగా బుధవారం బాలాపూర్ గణేష్ నిమజ్జన మార్గాన్ని కందుకూరు డిఇ గోపాల కృష్ణ, మామిడిపల్లి ఏడిఇ శంకర్, పహాడిషరీఫ్ ఏఇ సత్యనారాయణ, బాలాపూర్ ఏఇ రాజు, విద్యుత్ సిబందితో కలసి పరిశీలించారు. పహాడిషరీఫ్ సెక్షన్ లోని వీకర్ సెక్షన్ కాలనీ, మల్లాపూర్ లోని హయత్ కౌంటిలో ట్రాన్స్ఫార్మర్ల దగ్గర సమస్యలను, వేలాడే తీగలను, పాడైన స్థంబాలగురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు.బాలాపూర్ గణపతి మండపాల దగ్గర, నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్ సరఫరా తీరును పరిశీలించారు.విద్యుత్ సరఫరాలో నిర్లక్షంగా ఉండకూడదని సిబ్బందిని అదేశించారు.బాలపూర్ పెద్ద చెరువు, బాలాపూర్ గణేష్ నిమజ్జన మార్గంను పరిశీలించారు.నిమజ్జనం రోజు వరకు అంతరాయము లేకుండ విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.

# వాగులో కారు బోల్తాపడి బీజేపీ యువనేత మృతి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03)ః కారు అదుపుతప్పి వాగులో బోల్తాపడిన ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్ల మున్సిపల్ కేంద్రానికి చెందిన బీజేపీ యువనాయకులు గుడుపల్లి నితీష్‌రెడ్డి(27) మంగళవారం రాత్రి పామెన గ్రామంలో పనినిమిత్తం చేవెళ్ల–పామెన నక్షబాట వైపు తన కారులో వెళ్లాడు. చేవెళ్ల మున్సిపల్ సమీపంలోని పెద్దవాగులో కారు అదుపుతప్పి బోల్తాపడింది. బుధవారం ఉదయం అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి జేసీబీ సహాయంతో కారును పైకి తీయగా ఈ ప్రమాదంలో నితీష్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహానికి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని తల్లి గతంలో మృతి చెందగా తండ్రి ఇటీవల మరణించారు. మృతునికి భార్య, చెల్లెలు ఉన్నారు. అంత్యక్రియాల్లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ్‌భూపాల్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు హాజరై నితీష్‌రెడ్డి భౌతికకాయనికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# మన ఊరు మనబడి పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి...



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):** కుల్కచర్ల మండల కేంద్రంలో ఎస్ఎంసి చైర్మన్లు మరియు పనిచేసిన కాంట్రాక్టర్లతో మండల బిజెపి నాయకులు, పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి పీఎన్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో మన ఊరు మనబడి కింద ప్రస్తుతం ఇన్చార్జి ఉన్న కలెక్టర్ నారాయణరెడ్డి పనులు వేగాంతం చేయాలని వెంబడిపడి కాంట్రాక్టర్లు వొత్తిడి చేశారు. డబ్బులు లేకున్నా బంగారం తాకట్టు పెట్టి అప్పులు చేసి పనులు చేశారు పనులు పూర్తయిన రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ బిల్లులు చెల్లించకపోవడం చాలా విడ్డూరకరం అప్పుడున్న అధికారులు నేటి ప్రభుత్వం నెమ్మకు నీరెక్కినట్టు ఎవరు ఇస్తున్నారు. మేము చేసింది మా ఇంటి కోసం కాదు పాఠశాల అభివృద్ధికరకై పనిచేస్తే మా పాప మా వెంబడే స్పందించి బిల్లులు ఇవ్వాలి లేని పక్షంలో పాఠశాలలకు తాళాలు వేస్తాం నారాయణరెడ్డి స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కాటన్ పల్లి అంజీలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్, బిజెపి మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్, పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్, మాజీ పాఠశాల చైర్మన్‌లు రవిచందర్, ముజాహీదపూర్ అరవింద్, కొత్తపల్లి రాజమౌని వెంకటయ్య, బొంరెడ్డి పల్లి చెంద్రయ్య, మల్లేపల్లి వెంకటయ్య, బొంరెడ్డి పల్లి వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్**



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03) :** స్థానిక సమస్యలు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజలయ్య, మండల కో కన్వీనర్ గాదె మల్లేష్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు రామకృష్ణ, ప్రభు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విదివిధానాల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచిత బియ్యం పంపిణీ, ప్రతి సంవత్సరం సాగు కొరకు వ్యవసా యానికి ప్రతి రైతు కుటుంబానికి రూ. 6వేలు ఉజ్వల గ్యాస్ కింద ఉచిత సిలిం డర్లు, స్వచ్ఛ సౌచ్చలయాలు, ఉపాధి హామీ పథకం, డంపింగ్ యార్డులు, వీధిలైట్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు బీజేపీని గెలిపిస్తుందని, ప్రజలు గత ప్రభుత్వాలు చేసిన నాయవంచనను తిప్పికొట్టి బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 మోసపూరిత హామీలు నెరవేర్చనం దున ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, సీనియ ర్ నాయకులు చంద్రలింగం, మండల ఉపాధ్యాక్షుడు కొండా అంజి, యువ నా యకులు రాంనగర్ రమేష్, శక్తి కేంద్ర ఇన్చార్జి పర్వతపురం కృష్ణయ్య, పుట్టపటి చెన్నయ్య, ఆంజనేయులు, బుర్కా బాబు, నరేష్, శ్రీను, బురకొండ యాదమ్మ, బుర్కా వెంకటయ్య, పోషయ్య, బుర్కా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి
- కొడంగల్‌లో నూతన షాదీఖానా నిర్మాణానికి శంకుస్థాపన

**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 3):** మైనారిటీల అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో బుధవారం రూ.2.50 కోట్లతో నూతన షాదీఖానా నిర్మాణానికి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరామ్ నాయక్ తదితరులతో కలిసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నందారం సూర్యనారాయణ హాయంలో నిర్మించిన షాదీఖానా శిథిలావస్థకు చేరడంతో నూతన షాదీఖానా నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూర్ చేసిందని తెలిపారు. మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధికి కోట్లాది నిధులు మంజూర్ చేయడం జరుగుతుందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి కల్పనకు పెద్ద పీట వేస్తూ ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కొడంగల్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ముందు చిరు వ్యాపారుల డబ్బాలు తొలగించడంతో వారికి న్యాయం చేసేందుకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి దుకాణా సముదాయాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణం రాజు




షాదీఖానా శంకుస్థాపనలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కాంగ్రెస్ నాయకులు ఎండీ.యూసుఫ్, నందారం ప్రశాంత్, నయీమ్, ఆసిఫ్‌ఖాన్, శంకర్‌నాయక్, ఓంప్రకాశ్, రఘువర్ధన్‌రెడ్డి, నర్సిములుగౌడ్, నర్సిములు నాయుడు, దేశ్యానాయక్, సయ్యద్ హమీద్, అశ్వాఖ్, సిరాజ్, జావీద్, కలీమ్, రాజునాయక్, సీపీఐ నాయకులు ఇందనూర్ బషీర్, మైనారిటీ నాయకులు, హాఫీజ్ అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**– అదనపు కలెక్టర్ రాధికా గుప్త**



**నాగారం, సెప్టెంబర్ 3 (మేజర్ న్యూస్) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా బుధవారం రాంపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. రాబోయే మూడు రోజుల్లో భారీ సంఖ్యలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో, చెరువు వద్ద జరుగుతున్న అన్ని సన్నాహక పనులను ఆమె సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఆర్.ఓబి. నాగేశ్వర్ రావు, డిప్యూటీ ఇంజనీర్ టి. సంతోష్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా, సురక్షితంగా జరగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజల సౌకర్యం, రహదారి రవాణా, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు.

## గురుకుల్‌లో అదనపు గదిని ప్రారంభించిన అబ్బసాని యాదగిరి యాదవ్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 03):** పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్‌లో దాత డానో కంపెనీ నిర్మించిన అదనపు గదిని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, డానో ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెచ్.ఎమ్.టి సూర్యనగర్‌లో కొత్త కాలనీ అసోసియేషన్ ఏర్పాటు...



**కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3):**

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని హెచ్.ఎమ్.టి సూర్యనగర్ కాలనీలో కొత్తగా అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. కాలనీవాసులు ఏకగ్రీవంగా ప్రతినిధులను ఎన్నుకొని బాధ్యతలు అప్పగించారు.

**అసోసియేషన్ పదవులు:**

అధ్యక్షుడు – రొండ్ల మహిపాల్ రెడ్డి
ఉపాధ్యక్షుడు – కుంచం కృష్ణ
జనరల్ సెక్రటరీ – కోట రామి నాయుడు
జాయింట్ సెక్రటరీ – పిట్టల రాజు
ట్రెజరర్ – నోముల ఆంజనేయులు

**సభ్యులు:**

అనిల్ రాజ్, శశికాంత్ రెడ్డి, సోను అన్సారీ, ఆచారి, రఘు మాధవ రెడ్డి, జితేందర్, రామారావు, విజయ్.

ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడిన అసోసియేషన్ ప్రతినిధులు నాగారం మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ – "కాలనీవాసుల ఏకతా ఎంతో ముఖ్యమైనది. అసోసియేషన్ ఏర్పాటుతో సమస్యల పరిష్కారం వేగవంతమవుతుంది. అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి" అన్నారు. అదేవిధంగా నేడు.. మధ్యాహ్నం 12.30 గంటలకు వినాయక ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# భార్య చేతిలో మరో వ్యక్తి బలి...

- పురుగుల మందు తాగి ఆత్మహత్య..
- కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో రీ-పోస్టుమార్టం..
- అక్రమ సంబంధమే ఆత్మహత్యకు కారణమా.. భార్యపైనే- అనుమానాలు..





**పూడూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3):** పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి మృతదేహానికి రి-పోస్టుమార్టం చేసినట్లు స్థానిక ఎస్సై భరత్ కుమార్ రెడ్డి తెలిపారు. పూడూర్ మండల పరిధిలోని దేవినోని గూడ గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ (27) గత నెల 22న క్రిమిసంహారకమందు సేవించినట్లు తెలిపారు. మెరుగైన వైద్యం కొరకు నగరంలోని వెల్ సెల్ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ 28వ తేదీన మరణించడం జరిగింది. భార్య తయేభ(26)వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేశారు.భార్య అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు.బుధవారం ఎస్సై భరత్ కుమార్ రెడ్డి,తాసిల్దార్ విజయకుమార్ లు వైద్యాధికారుల ఆధ్వర్యంలో శవానికి రీపోస్టు మార్టం నిర్వహించడం జరిగింది. ఫోరెన్సిక్ నివేదిక అనంతరం నిందితులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.మృతుడి తండ్రి జాఫర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్, బీజేపీలవి కుమ్మక్కు రాజకీయాలు

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లొల్ల శ్రీకాంత్ రెడ్డి



**ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 2):** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయాలనే కుట్రలతో కాంగ్రెస్,బీజేపీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వికారాబాద్ నుండి తాండూరు వైపు వెళ్లే ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంను బీజేపీ ఉల్లంఘిస్తుందని రాహుల్ గాంధీ ఉద్యమాలు చేస్తుంటే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అదే ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని అన్నారు. సీబీఐ.ఈడీ,ఐటీ శాఖలు ప్రధాని నరేంద్రమోడి జేబు సంస్థలు అని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐకు ఇస్తామని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న కాగ్ నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదని పేర్కొంటే.. తెలంగాణలో పీసీ ఘోస్ కమిషన్ ఏర్పాటు చేసిందని, అందులో కూడా ఏమి లేదని తెలిసి.. సీబీఐకి అప్పగిస్తామని కొత్త కుట్రకు పూనుకుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో 13 జిల్లాల ప్రజలు, రైతులు తాగునీరు, సాగునీరు పొంది సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సీబీఐకి వెళ్లి ఏం సాధించుకుంటారని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయాలనే కుట్ర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. 14 ఏండ్లు పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీపై పిచ్చి ప్రయత్నాలు ఫలించలేవని,భయం ఎరుగుని బీఆర్ఎస్ పార్టీని ఏం చేయలేరని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రజల గుండెల్లో చిరకాలం ఉంటడం ఖాయమన్నారు.కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజగుప్త,పోటరి చెన్నయ్య, టౌన్ ప్రెసిడెంట్ యాత్ర గౌడ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పరిగి పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ

- గోర్ బంజారా హక్కుల సాధన సమితి సంఘం
- లంబాడా హక్కుల పోరాట సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినోద్ జాదవ్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్

**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03):** తెల్లం వెంకట్రావు, సోయం బాపురావు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ఎస్టీ జాబితాలో తొలగించాలనే పిటిషన్ పై వ్యతిరేకంగా,పరిగి పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించబడుతుంది. ఈ ర్యాలీకి ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా, పార్టీలకు అతీతంగా ప్రతి బంజారా తాండ సేవాలాల్ కమిటీ సభ్యులు, బంజారా సమాజం ఐక్యంగా హాజరు కావాలని సంఘం తరఫున పిలుపునిస్తున్నాము అన్ని మన హక్కులను మనమే కాపాడుకోవాలి. అందువల్ల అందరూ ఎక్కువ సంఖ్యలో వచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని .గోర్ బంజారా హక్కుల సాధన సమితి లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వినోద్ జాదవ్,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ తెలిపారు.



## అన్నప్రసాద వితరణలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03):** చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించి అన్నప్రసాద వితరణకార్యక్రమంలో ఆసుపత్రి చైర్మెన్, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి హాజరై వైద్య విద్యార్థులతో కలిసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీ పుత్రుడు విఘ్నేశ్వరుని కృపా, స్ఫూర్తితో వృత్తి నైపుణ్యాన్ని సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో వైద్య కళాశాల డీన్ సత్యనారాయణ, కళాశాల సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ మాసన్నగారి మాణిక్యరెడ్డి, వైద్యాధికారులు సాయితేజ, హన్మంత్‌రావు, నిఖిల్, గౌరీ, శ్రీకాంత్, విద్యార్థులు అబ్బర్, రాకేష్, అరుణ్, వందిత తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత..




**మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3):** మణికొండ మున్సిపల్‌లోని విఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ ఆద్వర్యంలో ఆదివారం మణికొండ మర్రిచెట్టు కూడలిలో మున్సిపల్ కమ్యూనిటి హబ్హాల్ నందు మెడికేర్ డయాగ్నోస్టిక్స్ ఓ.యూ కాలనీ సహకారంతో ఆదివారం మేఘా ఉచిత వైద్య శిభిరం నిర్వహించడంలో సహకారం అందించిన మణికొండ మున్సిపల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏం. వివేక్, బి. మహేష్, సాయి తేజ, శివశంకర్‌లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు, సహచర ట్రస్టీలు తబ్రేజ్ హుస్సేన్, దిలిప్ కక్కడ, మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లబ్దిదారుల కళ్లల్లో ఆనందం

- కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి



**కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 03):**

గత పది సంవత్సరాలుగా నూతన రేషన్‌కార్డుల లేక పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డుల అందగానే లబ్దిదారుల కళ్లల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తగూడ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన కార్డుల 40 మంది లబ్దిదారులకు అందించడంతో పాటు, పిల్లల పేర్లు ఆడింగ్ చేసిన కార్డులను కాంగ్రెస్ నాయకులు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల ఊసే ఎత్తలేదని, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో హామీ మేరకు నూతన రేషన్ కార్డుల అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.దీంతో పాటు నూతన రేషన్ కార్డుల లబ్దిదారులకు బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ బొక్క వీణాబాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సౌడపు శేఖర్ గౌడ్, ఎండి ఖదీర్, కుమ్మరి లక్ష్మయ్య, బొక్క హనుమంత్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సురేష్ గౌడ్, మహేష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన

# కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపతిరెడ్డి





**బొంరాస్ పేట్, దుద్యాల మేజర్ (న్యూస్03):** మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో బుధవారం నాడు కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు, గ్రామంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు భూపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో అంగన్వాడి మోడల్ హౌస్‌ను ప్రారంభించి పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. మండలంలోని ఎనికె పల్లి గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని గ్రామానికి చెందిన



మహిళలు పెద్ద ఎత్తున వచ్చి టీచర్ల సమస్య పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు స్పందించి త్వరలో ఉపాధ్యాయుల సమస్య తీర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సమస్త చైర్మన్ రాజేష్ రెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గండిడ్ నరసింహులు గౌడ్, పిఎస్ఎస్ చైర్మన్ జయకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామ చంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరమణ గౌడ్, నరేష్ రెడ్డి, ఎసి సెల్ మండల అధ్యక్షుడు బేగరి రాములు,మల్లేష్, మల్లికార్జున్, దేశ నాయక్, నర్సింలు నాయుడు, చందులాల్ నాయక్, అడ్వకేట్ సంతోష్ కుమార్, మైపాల్, హాజీ బాబా, నర్సింలు ముదిరాజ్, మైన్ పటేల్, రవి గౌడ్, వెంకటరామిరెడ్డి, తదితర నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆటపాటలతో విద్య, పౌష్టికాహారం తప్పనిసరి

## - అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3):**

చిన్నారులకు ఆటపాటలతో విద్యను అందించడంతో పాటు పౌష్టికాహారం, పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయరాదని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. బుధవారం షామిర్ పేట మండలంలోని లాల్‌గడి మలక్‌పేట్‌లోని హెచ్.బి.ఎల్. భగీరథ్ బాలల వికాస కేంద్రాన్ని ఆమె సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, హాజరు కాని వారి కారణాలను తెలుసుకున్నారు. విద్యార్థులు నిరంతరం బడికి హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ఎంతమంది వస్తున్నారన్న విషయాన్ని అడిగి, వారికి గుడ్లు, పౌష్టి కాహారం తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం, గుడ్లు సమయానికి అందించాలని స్పష్టం చేశారు. కేంద్ర పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారులకు బొమ్మలను కానుగా అందించిన



అదనపు కలెక్టర్, పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడారు. అంగన్‌వాడీ సెంటర్లలో త్రాగునీరు, టాయిలెట్లు, విద్యుత్ సదుపాయాల నిర్వహణ బాగుందని ప్రశంసిస్తూ టీచర్లను అభినందించారు.

# మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో

# ఆధునాతన క్యాత్ ల్యాబ్ ప్రారంభం

● **మేడ్చల్ ప్రజలకు 24 గంటల గుండె చికిత్సా సేవలు అందుబాటులోకి..**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3):**

మేడ్చల్ ప్రాంత ప్రజలకు అత్యవసర పరిస్థితులలో "గోల్డెన్ అవర్ చికిత్స" అందించేందుకు, మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌లో భాగమైన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేడ్చల్ వారు ఆధునిక క్యాత్ ల్యాబ్‌ను మంగళవారం ప్రారంభించారు. దీంతో 24/7 సమయంలో సమగ్ర గుండె సంరక్షణ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

ఈ సౌకర్యం అందుబాటులోకి రావడంతో మేడ్చల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఇకపై అత్యవసర లేదా అధునాతన గుండె చికిత్సల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతంలోనే సేవలు పొందగలరు. కొత్త క్యాత్ ల్యాబ్‌లో హార్ట్ ఎటాక్ నిర్వహణ, యాంజియోప్లాస్టీ, యాంజియోగ్రఫీ, పేస్‌మేకర్ ప్రక్రియలు సహా ప్రాణరక్షక గుండె చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

ప్రారంభోత్సవంలో డాక్టర్ జగదీష్ రెడ్డి మాట్లాడుతూ – "గుండె జబ్బుల్లో ప్రతి క్షణం కీలకం. మేడ్చల్‌లోనే ఈ క్యాత్ ల్యాబ్ సౌకర్యం అందుబాటులో రావడంతో రోగులు తక్షణ చికిత్స పొందగలుగుతారు. ఇది ఎన్నో ప్రాణాలను కాపాడటమే కాకుండా, నగరానికి తరలించాల్సిన కుటుంబాల ఆందోళనను



తగ్గిస్తుంది" అని తెలిపారు.

**మెడిసిటీ సీఈఓ ఇనిష్ మర్చంట్ మాట్లాడుతూ** –"మేడ్చల్‌లో అన్ని సూపర్ స్పెషాలిటీ సేవలను అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. కార్డియాలజీతో పాటు న్యూరాలజీ, న్యూరో సర్జరీ, 24/7 బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్, మెడికల్ & సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, బారియాట్రిక్ సర్జరీ, యూరాలజీ & నెఫ్రాలజీ, వాస్కులర్ & డయాబెటిక్ ఫుట్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీతో పాటు గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాలు కూడా అందుబాటులో ఉన్నాయి. అందుబాటు ధరల్లో, ఒకే చోట పూర్తి ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడమే మా లక్ష్యం" అని వివరించారు.

# అంధులకు చేయుత నివ్వాలి

## - పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 04) :** సమాజంలో నిస్సాహాయులుగా ఉంటున్న అందులకు ప్రతి ఒక్కరూ చేయుతనంది య్యాలని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన వినాయక మండపంలో హైదరాబాద్ కు చెందిన మనోనేత్ర బ్లాయిండ్ సొసైటీ, అంధుల ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసి వారికి చేయుత నిచ్చారు. ఈ మేరకు కొండల్ రెడ్డి మాట్లాడుతూ అంధుల కళ అద్భుతంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యంజాల శ్రీధర్ గౌడ్, నాయకులు శ్రీకాంత్ గౌడ్, కె.ఎం. రెడ్డి, జితేందర్ నాయక్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, లోకేష్, వినోద్, విశ్వం, ప్రదీప్, అల్వాల సాండీ గౌడ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సంక్షేమ పథకాలపై గ్రామాలలో ప్రచారం...

● **కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు అభివృద్ధిపై చర్చలు**

● **రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి వెన్నీ వీరేశం**



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 3):** కేంద్రంలో నరేంద్ర మోడీ రైతులకు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్నారని వాటిని ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ సమావేశం బిజెపి ఉపాధ్యక్షులు పటేల్ సాయి రెడ్డి అలియాస్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గౌతాపూర్ గ్రామంలో బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేశం మాట్లాడుతూ.... రాబోయే ఈ ఎన్నికలకు జెడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికలలో ప్రతి గ్రామంలో పోటీ చేయాలని బిజెపి సత్తా చాటాలని బిజెపి కార్యకర్తలకు సూచించారు. అనంతరం గ్రామాలలో తిరుగుతూ బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి వివరిస్తూ గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకోవడం చేశారు. గ్రామాలలో ప్రజలకు కావలసిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, విజయ్ కుమార్, చిరంజీవి, మల్లికార్జున్, రవికుమార్ మల్లేశం, గాండ్ల సిద్ధప్ప, బూతు అధ్యక్షులు కార్యదర్శిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్వర్టును పునరుద్ధరించిన

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాన్సింగ్

**ధారూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3):** మండల పరిధిలోని అంపల్లి నుంచి ధారూర్ వెళ్ళు రోడ్డు మధ్యలో ఓ పురాతన కల్వర్టు పైపు పగిలి పెద్ద గుంత ఏర్పడింన విషయం పాఠకులకు



తెలిసిందే, అయితే బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్ ఆధ్వర్యంలో గుంతను పైప్ లు వేసి జెసిబి సహాయంతో పూడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదాలు జరుగకుండా తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పేరుతోపాటు అంపల్లి మాజీ సర్పంచ్ బాబయ్య గ్రామ ప్రజలు ఉన్నారు.

# హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం 6 గ్యారంటీలు అమలు చేయాలి

## రిలే నిరాహార దీక్షరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండే హరిప్రసాద్







ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03) : గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జెడ్పిటిసి కండె హరిప్రసాద్ అన్నారు.అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు, ప్రతి హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని గాంధీజీ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలులో విఫలం అయ్యారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి మాట నిలుపుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ యాదవ్, శ్రీకాంత్ సింగ్, కృష్ణా నాయక్, చెన్నకేశవులు, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఎర్రోవోలు మహేష్, పాష, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పత్య నాయక్, వెంకటయ్య, జగన్ రెడ్డి, బాలు నాయక్, ప్రవీణ్ రెడ్డి, విష్ణు చారి, యాదయ్య, పారిష్ యాదవ్, పాండు, రాము నాయక్, సురేందర్, సంజ్యా నాయక్, సిద్దు, హరి, మేడిశెట్టి శ్రీధర్, సాయిబాబా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు జీవిత బీమా చేసుకోవాలి

## ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు రాము




ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03) ప్రతి ఒక్కరు ప్రభుత్వ రంగ సంస్థ అయిన జీవిత బీమా సంస్థలో పాలసీ తీసుకొని కుటుంబాలకు భద్రత కల్పించాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము అన్నారు.బుధవారం పట్టణంలో జీవిత బీమా 69వ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవిత బీమా పాలసీ చేసుకొని కుటుంబానికి అండగా నిలవాలని ఆయన కోరారు. అనుకోని సంఘటనలు చోటు చేసుకున్న సందర్భంలో ఎల్ఐసి పాలసీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అందుకోసం ఎల్ఐసి పాలసీ ఉపయోగాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన వివరించారు.ఈ కార్యక్రమం లో కల్వకుర్తి బ్రాంచ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ రాజబాబు, డెవలప్ మెంట్ ఆఫీసర్లు శ్రీకర్, కృష్ణ కుమార్, ఏజెంట్ గుజ్జరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి పూజలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని పలు మండపాలలో ప్రతిష్టించిన గణనాథులను మాజీ కౌన్సిలర్ వల్లపు శంకర్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మారుతి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అన్నదానం... మహా ప్రసాదం

## వినాయక మండపాల వద్ద పూజలు చేసిన నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, వినాయక మండపాల వద్ద నిర్వహించే అన్నదానం మహా ప్రసాదంగా భక్తులు భావిస్తారని జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, శ్రీధర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం శ్రీరామ కాలనీలో శ్రీ కాళీమాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథునికి వారు పూజలు నిర్వహించి, గణపయ్య ఆశీస్సులు పొందారు. అనంతరం మండపం వద్ద కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వినాయకుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగి విజయాలు కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు కే బాబు, రాజు, ఎస్ వెంకటేష్, కే మహేందర్, ఎస్ మని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కందుకూరు మండల కేంద్రంలో మహా అన్న ప్రసాదం



కందుకూరు, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 03): కందుకూరు మండల కేంద్రంలో మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీగణేష్ ఉత్సవ సమితి నవతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాళ్ల నర్సింహ, తాళ్ల ప్రవీణ్ కుమార్‌లు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈసం దర్భంగా అన్నదాన ప్రభువులు మాట్లాడుతూ.. భగవంతుని సన్నిధిలో అన్నదానం చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని అన్నం పరబ్రహ్మ సర్వరూపమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నవతరం యూత్ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు కొందుర్గు మండలానికి ఎమ్మెల్యే రాక

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 3): షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం కొందుర్గు మండలానికి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఎ కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలలోని టేకుపల్లిలో ఉదయం 9 గంటలకు టేకుపల్లి-ఉత్తరాస్‌పల్లి గ్రామాల మధ్యన ఉన్న వంతెన నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని, అలాగే భైరంపల్లి-ఉత్తరాస్‌పల్లి గ్రామాల మధ్యన ఉన్న వంతెన నిర్మాణ పనులను, తంగేళ్లపల్లి గ్రామంలోని కుక్కల వాగు వద్ద వంతెన నిర్మాణ పనులకు, గంగన్నగూడ వంతెన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కృష్ణారెడ్డి పేర్కోన్నారు. ఆయా కార్యక్రమాలకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా అధ్యక్షురాళ్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి, కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



కందుకూరు మండలంలోని కొత్తూర్‌లో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న వినాయక మంటపం వద్ద ఘనంగా వినాయక పూజలు, కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు పెద్దలు,చిన్నారులు మేజర్‌న్యూస్, కందుకూరు

## బాలుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):బాలుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రాజస్థాన్ కు చెందిన శ్రీ దుర్గానాథ్, జీవనోపాధి కోసం 17 సంవత్సరాల క్రితం, జల్ పల్లి ప్రాంతానికి వచ్చి నివసిస్తున్నాడు. అతని మేనల్లుడు ప్రవీణ్ నాథ్ (12) తల్లిదండ్రులు లేకపోవడంతో తన వద్దే ఉంటున్నాడు. అతని మేనల్లుడు తరచు సమస్యలు సృష్టించేవాడు. గత నెల 31న రాత్రి దుర్గానాథ్ తన మేనల్లుడుని పద్ధతి మార్చుకోవాలని మందలించాడు. ఈ నేపథ్యంలో తన మేనల్లుడు ప్రవీణ్ నాథ్ ఈనెల 1న ఇంట్లో ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. దీంతో తన మేనల్లుడు గురించి దుర్గానాథ్ చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో, పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్ఆర్ఆర్ నుంచి రైతుల భూములు కాపాడాలని వినతి



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03): రీజినల్ రింగ్ రోడ్డులో చిన్న, సన్నకారు రైతులు భూములు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామ రైతులు బుధవారం తాసీల్దార్ ఆజం అలీకి వినతిపత్రం అందజేశారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మండలంలోని నిర్దవెల్లి, తొమ్మిదికుల మీదుగా ఏర్పాటు చేసేందుకు రీజినల్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేసేందుకు ప్లాన్ రూపొందించిందని, అందులో తొమ్మిదిరేకుల గ్రామంలోని 34,35,36,37,40,41,44,45,46,47,54,55,56,57,58,59,65,70,76, 84,85,86,87,88,106,107,108,109,110,111,112,115,116,117, 118,122,127,128,129,130 సర్వే నెంబర్లలో ఎందరో నిరుపేద రైతులు భూములు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరుపేద రైతులకు న్యాయం చేసేందుకు రీజినల్ రింగ్ రోడ్డు ప్లాన్ మార్చాలని వినతిపత్రంలో కోరారు. ఈ వినతిపత్రాలను కలెక్టర్‌తో పాటు సంభంధిత అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కె .జి.బి. వి.బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ పి. గ్యామా



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో గ్యామా.



సిబ్బందితో కలిసి వంట గదిలో ఉన్న కూరగాయలు, బియ్యం, తనిఖీ చేస్తున్నఎంపీడీఓ గ్యామా

**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03)**ః విద్యార్థులు బాగా చదువు కొని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని ఎంపీడీఓ పి. గ్యామా అన్నారు. బుధవారం దోమ మండలకేంద్రంలోని కె.జి.బి. వి.బాలికల పాఠశాలను సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తరగతి గదులను, వాష్ రూము లను, వంట గదులను పరిశీలించి బియ్యం , పప్పులు నాణ్యగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. బియ్యంలో పురుగులు, రాళ్లు ఉండకుండా చూడాలని, అలాగే తాజా కూరగాయలు వాడాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ... ఈ సంవత్సరం బాగా చదివి వంద శాతం మార్కులు సాదించాలని సూచించారు. మీకు అన్ని సౌకర్యాలు ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఏవైనా సమస్యలున్నాయా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారా, విద్యార్థుల తో వివరాలుఅడిగి తెలుసుకున్నారు. వంట గదిని, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. మెనూ ప్రకారము భోజనం పెట్టాలని.

ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ నరేందర్, ఎంపీఓ రాజేష్, సత్తయ్య, ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గాజీపూర్ బుద్దారం గ్రామాలల్లో బోజ్జ గణపయ్యలకు ధారాసింగ్, లోంక నర్సిములు పూజలు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03)ః

బోజ్జ గణపయ్యకు (బుదవారం) 8వ రోజు పెద్దేముల్ మండలంలోని గాజీపూర్ గ్రామంలో గల్లీ బాయ్స్ ఉత్సవ కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన గణ నాథుడి పూజ కార్యక్రమం, అన్నధాన కార్యక్రమమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, తాండూరు నియోజక వర్గం కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు గణ నాథులకు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిదంగా బుద్దారం గ్రామంలో పూజలు చేశారు.వాడ వాడన ప్రతిష్టించిన గణపయ్యలకు భక్తులు ఉదయం, సాయంత్రం పురోహితులచే ప్రత్యేక పూజలు చేయింయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా గ్రామంలో అన్నధాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియచేశారు.మండలంలోని కోన్ని గ్రామాలల్లో వినాయక నిమర్జనం తోమ్మిది, 11రోజులకు వినాయక నిమజ్జనం చేయడం జరుగుతుందని పలు గ్రామాల భక్తులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో- ఆక్షన్ సభ్యుడు నషీర్, లాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, బుద్దారం వెంకటయ్య, రాంరెడ్డి, భీరప్ప, సంగమేశ్వర్, అనిల్, శ్రీను, జనార్ధన్, నవీన్, జసంత్, వెంకట్, ప్రీశైలం, నవి, అనంత్, విషుణ, తేజ, సాయి.బన్పీతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

- ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు చందర్ నాయక్



**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 03)**ః పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు చందర్ నాయక్‌అన్నారు. బుధవారం దోమ మండల పరిధిలోని గొట్ల చెల్క తాండ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గులు వేసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవి, సురేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కాలేజీకి మౌలిక సదుపాయాలు

- నిధుల మంజూరుకు ఈటల హామీ
- ప్రిన్సిపల్ విజ్ఞప్తి
- సుదర్శన్ రెడ్డి ప్రస్తావన
- కేంద్రానికి తీసుకెళ్లనున్న ఎంపీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3):**

మేడ్చల్ పాలిటెక్నిక్ కాలేజీలో పలు మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన సమస్యలను కళాశాల ప్రిన్సిపల్ అరుంధతి మరియు సిబ్బంది బీజేపీ నేత, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.తదనంతరం సుదర్శన్ రెడ్డి ఈ అంశాన్ని బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఈటల రాజేందర్, సంబంధిత కేంద్ర మంత్రివర్యుల వద్ద ఈ సమస్యను ప్రస్తావించి, నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు ముదిరాజ్, ప్రిన్సిపల్ అరుంధతి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం...!




**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3):** మేడ్చల్ పట్టణంలో జాతీయ రహదారి పక్కన ఉన్న బస్ డిపో వద్ద తృటిలో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అదుపుతప్పిన బొలెరో వాహనం (నంబర్ AP 02 TF 1226) బస్ డిపో రక్షణ గోడపైకి దూసుకె ళ్లింది. అదృష్టవశాత్తూ ఈ సంఘటనలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. అత్వెల్లి నుండి మేడ్చల్ చెక్‌పోస్ట్ వైపు భారీ చెక్క లోడుతో అత్యంత వేగంగా వెళ్తున్న బొలెరో వాహనం నియంత్రణ తప్పి గోడపైకి దూసుకెళ్లింది. నిత్యం వందలాది మంది రాకపోకలు జరిగే మేడ్చల్ బస్ డిపో ప్రధాన ద్వారం వద్ద ఈ ఘటన చోటుచేసుకోవడంతో కొంతసేపు భయాందోళన నెలకొంది.

ఇక ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామం వద్ద మరో ప్రమాదం జరిగింది. నూతనకల్ రహదారిలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య (45) తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి ప్రైవేటు వాహనంలో ఆయనను మేడ్చల్ పట్టణంలోని మెడినోవ హాస్పిటల్‌కు తరలించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):**

రేవంత్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని పొన్నాల్ మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్ అన్నారు. పొన్నాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మేడబోయిన మౌనిక, కూరాకుల జ్యోతి ల ఇంటి నిర్మాణాలు బేస్మెంట్ లెవెల్ వరకు బిల్లులు మంజూరుకి బుధవారం హౌసింగ్ ఏఈ సుభాష్ రెడ్డితో కలిసి ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, బేస్మెంట్ లెవల్ వరకు బిల్లులు త్వరలోనే చెల్లిస్తామని లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బత్తిని నర్సింగరావు గౌడ్, కూరాకుల యాదగిరి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్ కాలనీలో గణేష్ మండపం వద్ద...
# సామూహిక కుంకుమార్చన వైభవం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 3):**

మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ కాలనీ రోడ్ నం.7లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సామూహిక కుంకుమార్చన కార్యక్రమం బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని వినాయక స్వామివారి కృప కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి, గణపతి ప్రతిష్టాపన అనంతరం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

# బాలాపూర్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు

- వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్-కమీషనర్ ఆర్.వి. కర్ణన్-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి
- ఈనెల 6వ తేదిన వినాయక సామూహిక శోభయాత్ర నిమజ్జనంకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు-పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 6వ తేదిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో నిర్వహించే వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. బుధవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు,నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,హైడ్రా కమీషనర్ ఏ.వి. రంగనాథ్,నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ దేవీస్‌లతోకల్సి బాలాపూర్ గణేష్ నిమజ్జనం శోభయాత్ర జరిగే రూట్ మ్యాప్‌ను క్షేత్రస్థాయిలో సమిష్టిగా పరిశీలించారు. శోభయాత్ర మార్గంలో కీలకమైన బాలాపూర్,చార్మినార్ సర్కిల్,మెజంజాహీ మార్కెట్ చౌరస్తా,తెలుగు తల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు నిర్వహించే నిమజ్జన ఊరేగింపు మార్గాలను ప్రత్యేకంగా పరిశీలించి, విగ్రహాలను తీసుకెళ్లె వాహనాలు,వాటి ఏత్తు ఆధారంగా పోలీస్ కమీషనర్ పలు సూచనలు చేశారు. నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజావద్ద నిమజ్జం ఏర్పాట్లనుకూడ వారందరుకల్సి పరిశీలించారు. నగరంలో విగ్రహాల ఊరేగింపులు,పోలీసు బందోబస్తు, వ్యర్థాల తొలగింపు,నిరంతరం విద్యుత్ సరఫరా,ట్రాఫిక్ దారి మళ్ళింపు,అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపైకూడ అధికారులతో మార్గమధ్యంలో ఆగుతూ చర్చించి,వివిధ శాఖలద్వారా చేపట్టిన ఏర్పాట్లను కూడ వారు పరిశీలించి,తగిన సూచనలు,సలహాలు అందించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ నగరంలో గణేష్ నిమజ్జన సామూహిక శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా సుమారు 30వేల మంది పోలీసు సిబ్బందిచేత భద్రత ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఖైరతాబాద్,బాలాపూర్ వినాయకుడిల శోభయాత్ర సకాలంలో పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించినట్లు, సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి అయ్యేలా చూస్తామని,నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు మండపాల నిర్వాహకులు,ప్రజలు తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు. బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్ ప్రసంగిస్తూ గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్‌లతోపాటు బల్దియా ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 72 కృత్రిమ కొలనుల్లోకూడ చిన్న వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలోని అన్ని ప్రధాన లేక్‌లలో 134 స్థిర క్రేన్‌లు,259 మొబైల్ క్రేన్‌లుకూడా ఏర్పాటు చేసినట్లు,56,187 టెంపరరీ లైట్లుకూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైడ్రా, పర్యాటక శాఖ సమన్వయంతో హుస్సేన్‌సాగర్‌లో 9 బోట్లను,డిఆర్ఎఫ్. టీంలను ,200 గజ ఈతగాళ్ళనుకూడ సిద్ధంగా ఉంచామన్నారు. పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని, 303.3 కిలోమీటర్ల మేర ప్రధాన ఊరేగింపు మార్గంలో గణేష్ విగ్రహాల నిమజ్జనం ఊరేగింపు సజావుగా జరిగేందుకు 160 గణేష్ యాక్షన్ టీమ్‌లను రంగంలోకి దింపినట్లు ఆయన తెలిపారు. నిమజ్జనం వేడుకల్లో పారిశుద్ధ్యతకు పెద్దపీటం వేసేలా 14,486 మంది శానిటేషన్ వర్కర్‌లను మూడు షిఫ్ట్‌ల్లో రోజుకు 24 గంటలు పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈనెల 2వ తేదినుంచి నగర వ్యాప్తంగా 1,21,905 గణేష్ ప్రతిమల నిమజ్జనం జరిగిందని,ఈనెల 6వ తేదిన సుమారు 50వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని తగిన అంచనా వేయడం జరిగిందని,ఆదిశగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బల్దియా కమీషనర్ తెలిపారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ శాఖల వారిగా చేపట్టిన ఏర్పాట్లను సమీక్షిస్తూ, హైదరాబాద్ జిల్లాలో సంబంధిత శాఖలను సమన్వయపరుస్తూ గణేష్ నిమజ్జనంను సజావుగా జరిగేలా చూస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రధానంగా విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టిని పెట్టామని,ఒక ప్రణాళిక ప్రకారం బల్దియా ,జిల్లా అధికారులు సమన్వయంతో కల్సి పనిచేస్తున్నారని,నిమజ్జనం శోభయాత్రకు భక్తులు,ప్రజలు పూర్తిగా సహకరించాలని ఆమె కోరారు. ప్రారంభంలో బాలాపూర్ వినాయకుడికి నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమీషనర్ ఏ.వి. రంగనాథ్,నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్, నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ దేవిస్‌లు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి,అనంతరం వినాయక నిమజ్జనం సామూహిక శోభయాత్ర రూట్ మ్యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాపూర్ వినాయక ఉత్సవ సమితివారు ప్రత్యేకంగా ఇక్కడికి విచ్చేసి, వివిధ శాఖల అధికారులను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శశిధర్, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కె. నిరంజన్‌రెడ్డి, సభ్యులు, ఆర్. అండ్ బి.,విద్యుత్, రెవెన్యూ, బల్దియా, హెచ్.ఎం.డి.ఏ.,పోలీస్, జల మండలి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ వినాయకుడు నిమజ్జనంకు బయలుదేరే రూట్ మ్యాప్ ప్రాంతాల వివరాలు ఇలా ఉన్నాయి.....

కట్ట మైసమ్మ దేవాలయం,కేశవగిరి,చంద్రాయణ్‌గుట్ట చౌరస్తా,మహబూబ్‌నగర్ చౌరస్తా,ఇంజన్ బౌలి,అలియాబాద్,నాగులచింత జంక్షన్,హిమ్మత్‌పురా, చార్మినార్,మదీనా ఎక్స్ రోడ్,అఫ్జల్‌గంజ్,మెజంజాహీ మార్కెట్,అబిడ్స్ జి.పి.ఓ.,బి.జె.ఆర్ విగ్రహం,బషీర్‌బాగ్ చౌరస్తా, లిబర్టీ,అంబేద్కర్ విగ్రహం,హుస్సేన్‌సాగర్ (ట్యాంక్‌బాండ్)లో నిమజ్జం చేస్తారు.ఖైరతాబాద్‌లోని బడా గణేష్ నిమజ్జనంకు బయలుదేరే రూట్ మ్యాప్ ప్రాంతాల వివరాలు ఇలా ఉన్నాయి..... ఖైరతాబాద్‌నుంచి బయలుదేరిన బడా గణేష్ పాత పి.ఎస్. సైఫాబాద్,ఇక్బాల్ మినార్,తెలుగు తల్లి ,అంబేద్కర్ విగ్రహంనుంచి హుస్సేన్‌సాగర్ (ట్యాంక్‌బాండ్)కు చేరుకుని, అక్కడే నిమజ్జనం చేస్తారు.

## జిల్లెలగూడలో గణనాథుని పూజా కార్యక్రమంలో సిఐ శంకర్ కుమార్



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 03): జిల్లెల గూడలో నవయుగ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మీర్ పేట్ సీఐ శంకర్ కుమార్ నాయక్ తోపాటు భువనగిరి ట్రాఫిక్ సీఐ మధుసూదన్ లతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు తో పాటు సభ్యులు కలిసి విచ్చేసిన అతిథులకు శాలువాతో ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అర్కల కాశీనాథ్ రెడ్డి, బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లెల దామోదర్ రెడ్డి, చప్పిడి జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో నెలకొల్పిన వినాయక మండపాలను సందర్శించి గణనాథులను దర్శించుకున్న మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి.

## చైతన్య మృతదేహాన్ని తక్షణ స్వగ్రామానికి రప్పించేందుకు కృషి

★ తర్రె చైతన్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కొండా, శ్రీరాములు అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 03):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామ వాస్తవ్యులు తర్రే ఐలయ్య మంగమ్మ దంపతుల చిన్న కుమారుడు చైతన్య యాదవ్ లండన్ లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్వారణం చెందారని తెలిసి బుధవారం నాడు చేవెళ్ల పార్లమెంటు సభ్యులు భారతీయ జనతా పార్టీ విప్పు కొండ విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందేల శ్రీరాముల తో కలిసి చైతన్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కొండ విశ్వ రెడ్డి మాట్లాడుతూ... చైతన్య మృతదేహాన్ని తక్షణం స్వగ్రామానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని, ఈ దిశగా లండన్ ఎంబసీ సంబందిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 104 లో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్‌ను రెగ్యులర్ చేయాలి

**స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్, కోఠి లో రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన 104ఫార్మసీ ఆఫీసర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో104 సర్వీస్ లో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ కు కంటిన్యూ యేషన్ ఇచ్చి పెండింగ్ లో ఉన్న 5 నెలలు వేతనాలు వెంటనే విడుదల చేయాలి,17 సం. లుగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ సేవలను గుర్తించి వెంటనే రెగ్యులర్ చేయాలి. లేనిచో 300 ఓ సి యస్ క్రింద నియమించాలి.పై సమస్యలు అన్నింటి మీద రాష్ట్ర ఉన్నతాధి కారులకు, మరియు హెల్త్ మినిస్టర్ గారికి కలిసి పరిష్కారం చేయుటకు కృషి చేస్తామని సెంట్రల్ కమిటీ ద్వారా హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శరత్ బాబు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్,యాదాద్రి జిల్లా గాదె.శ్రీనివాస్, ములుగు వైకుంఠం, సిద్దిపేట నారాయణ.ఖమ్మం మన్మధరావు,కరీంనగర్ హేమలత, హనుమకొండ ప్రభావతి,కొత్తగూడెం రవికుమార్,మహబూబాబాద్ రవీందర్, కొత్తగూడెం సుధా,వరంగల్ ధర్మరాజ, రంగారావు, సృజన, ప్రశాంతి, సరళరాణి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని ప్రజలు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను తిరస్కరించుకొని శ్రీరామ కాలనీ యువ యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్, జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని గణపయ్యకు పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వినాయకుడి దీవెనలతో శ్రీరామ కాలనీ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం యువ యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, జల్ పల్లి బిజెపి అధ్యక్షులు టి మనోజ్ కుమార్ వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ బృందావన్ కాలనీలోని రాదే యూత్ మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుని పూజలో పాల్గొన్న షేర్ సింగ్ యోగి. ఈ సందర్భంగా మండప నిర్వహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 03):